మగువ మహాత్మ్యం

(శేష పేజీ తరువాయి)

అదుగుతనే కన్న తల్లి, తండ్రులకు యీ అదుర్దా. అన్ని సంబంధాలు చూపాము ఇదీ ఒకటి చూస్తే సమిపోయింది. నేను విన్న తీసుకువచ్చి చూపిస్తానని ఉత్తరం వ్రాసేసాను. నా మాట పోగొట్టడం నీకిష్టమేనా? ఒక్క రెండు రోజులు సెలవు పెట్టు చూసి వస్తేదాం"

శారద తండ్రియొక్క దీన మైన మొఖం చూసి మరి మాట్లాడలేక పోయింది "అలాగే వాన్నగారు. రేపు కాలేజికి వెళ్లేటపుడు శలవు అడుగుతాను. హైదరాబాదులో చూడవలసిన గోల్కొండ, చార్మినారు చాలా వున్నాయి. వాటిలో ఒకటిలాగే యీ పెళ్లికొడుకుని కూడా చూసివద్దాం" అంది.

జానకమ్మగారి ముఖం వికసించింది.

కాతి చాలా పేపటివరకు శారద ఆలోచిస్తోనేవుంది. ఆమె మనస్సులో అనే భావాలు మెదలుతున్నాయి. సమాజం స్త్రీని ఎందుకు కించపరుస్తోంది. స్త్రీ పురుషునికన్నా పవిత్రంగా తీసిపోయింది. స్త్రీ జీవితానికి వివాహమే లక్ష్యమా? మొన్న ఫస్టు క్లాసుకి. యస్సీలో చేరిన విమల వివాహం చేసుకొని చదువు స్వస్తిచెప్పింది శుభలేఖ స్టాఫ్‌రూమ్‌కు తెచ్చియిచ్చి తనను కూడా ఆహ్వానించింది. కాలోయే భర్త బిలాయిలో ఇంజనీరు సంబంధము కుదరడంచేత తల్లితండ్రులు పెళ్లికి త్వరన పడుతున్నారట. కాలోయేభర్త జ్ఞానసారం విమల అప్పుడే చదువును కట్టిపెట్టింది. ప్రతి స్త్రీ జీవితంలోను వివాహం ఒక సమస్యే. ఆశయాలను పొందలేక జీవితంతో చేసుకున్న రాజీయే స్త్రీ వివాహం.....

మర్నాడు సాయంత్రం వెంకట్రామయ్యగారు కూతురుతో కలసి హైదరాబాద్ ప్రయాణమయ్యారు. జానకమ్మగారు వచ్చేందుకు ఒప్పుకోలేదు. ముగ్గురు వెడితే పని పానుకూలం కాదేమోనని భయము శారదముఖంలో ఎటువంటి ఆందోళన, ఆతృతలేవు. ఏదో ఎక్సిక్షన్‌కు వెడుతున్న దానివలె ఉత్సాహభరితంగావుంది. ప్రయాణం తలపెట్టిన తరువాత హైదరాబాద్ సందర్శనాభిలాష ఆమెలో పెరిగి పోయింది. పెళ్లి చూపులకనే విషయం ఆమె మనసులో ఏ మూలనుందో!

హైదరాబాద్ చేరేసరికి ఉదయం పదిగంటలు దాటింది. గోపాలశర్మగారు తన స్వంతకారు తీసుకు స్టేషనుకు వచ్చారు. తన మిత్రుని. అతని కుమార్తెను సాదరంగా ఆహ్వానించి యింటికి తీసుకువెళ్ళారు. గోపాలశర్మగారి గృహం పార్క్ కరీగార్డెన్సులోవుంది ఆయన దానికి "చిత్రకూటము" అని పేరు పెట్టుకున్నారు. ఆ గృహం పచన వర్ధతులలో నిర్మితమయింది. గేటు దీతుగా వేలాడే బోగన్ విల్లాలు. ముందున్న పూలతోట ఆయింటి అందాన్ని యినుమడింపచేస్తున్నాయి. గోపాలశర్మగారికి పూలచెట్లను పెంచడములో అపరిమితమైన ఆసక్తి. దాలియాలు గులాబులు చేమంతులు కాస్మోపుష్పులు సన్నజాజి దయాంతలు, జినియా తోటలు పూవుల జాతులే. ఆయన పూలతోటకు ఒకటి రెండుసార్లు పోటీలలో బహుమతులు కూడా వచ్చాయి. శారద వారి యిటి అందాన్ని చూసి ముగ్ధురాలయింది. గోపాల శర్మగారి భార్య అసూయాదేవి చాలా మర్యాదస్తురాలు. అతిథిమర్యాదలో ఆమెతణ ఏ మరదు. శారదను ఆమె ఎంతో ఆప్యాయంగా ఆదరించారు. అన్ని వున్నవారికి భగవంతుడు ఏదో ఒక లోటు కలిగిస్తోనే వుంటాడు. అసూయమ్మగారికి సంతానములేదు. ఆ లోటు ఎప్పుడూ ఆమెకు బాధాకరముగానేవుంది.

శారద, ఆమె తండ్రి స్నానాదికాలు ముగించుకున్నారు. అందరూకలసి టేబిల్ మీల్స్ తీసుకున్నారు. లోపలాల యిన తరువాత అసూయమ్మగారు శారదను తీసుకొని మేడమీదకు వెళ్లారు. గోపాలశర్మగారు. వెంకట్రామయ్యగారు పావిట్లో కూర్చొని లోకాభిరామాయణం ముచ్చటించుకో సాగారు. గోపాలశర్మగారు మర్నాడు ఉదయమే పెండ్లిచూపులు ఏర్పాటు చేసినట్టు తెప్పారు. వరుని తల్లి తండ్రుల గురించి ఆస్థిపాస్తుల గురించి, అనేక ప్రశ్నలడిగి వివరాలు తెలుసుకున్నారు. వెంకట్రామయ్యగారు చివరకు అతని భార్యా విద్యోగము సంబంధించినదానికి కారణమేమిటి అని అడిగారు. గోపాలశర్మగారు యిలా చెప్పారు. అతనికి వివాహమైన అయిదేళ్ళు గడిచాయి. ఒకసారాదాత్రిశం ఆమె అకస్మాత్తుగా కోల్పోయింది ఎన్ని మందులు యిచ్చినా తగ్గలేదు. డాక్టర్లు పరీక్షించి ఆమెకు క్యాన్సరు వ్యాధి వుందని అన్నారు ఆమె ఆరోగ్యక్రమేణాక్షీణించి ఒక వేలావడిహనురోజుల క్రితము హాస్పిటలులో ఆమె కన్నుమూసింది"

ఈ కథనిని వెంకట్రామయ్యగారు ఒకపెడ నిట్టూర్పు విడిచారు.

* * * *

ఇంటిముందు "లాన్"లోని పచ్చని గడ్డి మార్పు కాంతిలో మెరుస్తోంది. చెట్ల ఆకులు పరిసరాలలో తళతళా మెరుస్తున్నాయి ఉదయాన్నే శారదను కేసి తలంటు పోసారు అనుకూయ మ్మగారు. పెళ్ళిచూపుల హడావిడిలో అవిడ సత మతమవుతోంది. పావిట్లోని సోఫాలపైనున్న దుమ్ముదులిపి తీర్చి వుంచారు. టేబిల్ పై కెళ్లనిగుడ్డ పరచి ఫ్లవరు వాజులు పువ్వుగుచ్చాలతోనిండివుంచారు అగరు వత్తులను వెలిగించి సమగుబొమ్మలకు గుచ్చి టేబిల్ పై వుంచారు.

పెళ్ళికొడుకు అతని తల్లి సరిగా ఎనిమిది గంటల కొచ్చారు. శారదకు అలంకరణ త్వరగా పూర్తిచేసింది. అందరూ హాలిట్లో కూర్చొని పెళ్ళికూతురుకోసము ఎదురు చూస్తున్నారు. శారద నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వచ్చి విడిగావున్న సోఫాలో కూర్చోంది రాబోయే ప్రశ్నలకు అప్పుడే సమాధానాలు చెతుక్కుంటోంది.

"నీ పేరేమిటమ్మా" అని అడిగింది వరునితల్లి.

"శారదా" అని క్లుప్తంగా జవాబిచ్చింది.

"ఎంతవరకు చదివారు" అని అడిగాడు పెండ్లికొడుకు.

"ఎమ్. ఎస్సి" అని చెప్పి కళ్లు ఎత్తి పెండ్లికొడుకు వైపు చూసింది. అతని ముఖం ప్రసన్నమయింది.

వరుని ముఖం చూడగానే శారద తొట్రుపాటు పడింది. శారదతల తిరుగ సాగింది. ఆమె మానస సాగరం ఒక్కసారి పెనుగాలులచే కొట్టబడి ఉత్తుంగ తరంగాలతో కలత చెందింది ఆమె మనస పాతకాలంలోజరిగిన సంఘటనలవైపు పరిగెత్తుకు పోతోంది"

ఏ మమ్మా ఉద్యోగంకూడా చేస్తున్నావా?" అని అడిగింది పెళ్ళి కుమార్తని తల్లి హేళనగా.

శారదకు యీ ప్రశ్నవినిపించ లేదు. ఆమె మనసు ఆమె వశంలోలేదు. ఆమె దీర్ఘంగా ఏదో ఆలోచిస్తోంది.

పెండ్లి కొడుకు తల్లి వేసిన ప్రశ్నకు గోపాల శర్మగారు బదులు చెప్పారు. ఇక అవిడ వేసిన రెండు మూడు ప్రశ్నలకు వెంకట్రామయ్యగారు సమాధానమిచ్చారు. ఇంతలో అసూయమ్మగారు కాఫీ ఫలహారాలు పట్టుకొచ్చి అందించారు. శారద లేచి నిలబడింది.

మరొక సారి పెండ్లికొడుకుకేసి చూసి" అవును! అతనే! అని నిర్ధారణచేసుకుంది. వెమ్మదిగా లోపలికి వెళ్ళిపోయింది. పెళ్ళిచూపుల తతంగముగడిసింది. బ్రతుకు జీవితాలని వూపిరిపీలుకోంది అవచ్చిన వారు కొంచెము సంస్కారవంతులవడముచేత ఆమెకు కొంత బాధతప్పింది. గోపాలశర్మగారు వరుని, అతని తల్లిని కారులో వారియింటవద్ద దింపివచ్చారు

* * * *

రాత్రభోజనవచ్చిన మిత్రునికి స్వయంగా హైదరాబాదు చూపించడానికి పూనుకున్నారు గోపాలశర్మగారు. అందరూ భోజనాలుచేసి కారులో బయలుదేరారు ప్రకృతి రామణీయకతకు అలవాలమైన పబ్లిక్ గార్డెన్సు గుండా కారును డ్రైవు చేసుకుంటూ పోయారు. శారద మర్యాదమనీదు చూపారు. పాలార్ జంగ్ మ్యూజియంవద్ద కారు ఆపుకొని మ్యూజియం వివులంగా చూసారు. అందలి పురాతన శిల్ప ఖండాలను చిత్రవస్తువులను చూసి పాలార్ జంగ్ కళాతృష్ణకు శారద అబ్బురపడింది హైకోర్టు, ఉస్మానియా హాస్పిటలు చూపించి. గోల్కొండవైపు కారు పోనిచ్చారు. విశాలమైన బలిష్టమైన ప్రస్తుత స్థితిలోవున్న గోల్కొండకోటనుచూసి యింది పూర్వం ఎంతటి వైభవముతో విలసిల్లిందో కదా అనుకుంది శారద. రామదాసు బందిఖానాచూసి. అందులో రామదాసు పడినబాధలు వూహించుకుని సరికి వెంకట్రామయ్యగారి మనస్సుకలిగిపోయింది కారును త్రిప్పి యింటివైపు నడిపారు గోపాల శర్మగారు.

వచ్చినపని పూర్తిఅయే సరికి యిక ఎక్కువ రోజులుండేందుకు వెంకట్రామయ్యగార్కి మనస్కరించలేదు. గోపాలశర్మగారు రుండు రోజులుండమని బ్రతిమాలినా అయన ఒప్పుకోలేదు. శారద కూడాలసూసాయమ్మగార్కి నమస్కరించి శలవు తీసుకుంది. గోపాల శర్మగారు మిత్రుని సాయంసంధ్యకు స్టేషనుకు వల్చారు. పెళ్ళికుమారుని అభిప్రాయ మేమిటి అని అడిగారు వెంకట్రామయ్యగారు పెళ్ళివారి అభిప్రాయాన్ని అతనిద్వారా కనుక్కొని త్వరలోనే జాబు వ్రాస్తానన్నారు. శారద ఆయనకు నమస్కరించి పడో ఆలోచనలో పడింది. సెకండుక్లాసు కంపార్టుమెంటు అవడంవల్ల ఒకళ్ళిద్దరు కంటు ఆరంలేరు. మిత్రులిద్దరూ ఏవోనిశేషాలనుమాట్లాడుకుంటున్నారు. శారద కిటికీలోంచి కూర్చుంటూ చూస్తోంది. కారు విజిల్ వేసాడు. బండికదలింది. మిత్రునివద్ద సెలవు తీసుకొని వెళ్లలోకి ఆదరాబాదరాగా ఎక్కి శారద ప్రక్కన కూర్చొన్నారు.

ఇంతవరకు శారదతో ఏకాంతముగా సంభాషించి ఆమె అభిప్రాయము తెలుసుకునే అవకాశం ఆయనకు చిక్కలేదు.

"అమ్మాయి! శారదా!" అని పిలిచారు.

శారద ముఖంత్రిప్పి తండ్రికేసి చూసింది, శారద నయనాలు నలంగా వున్నాయి.

"ఏ మమ్మా! కంట్లో నలకపడిందా" అని అడిగారు.

"లేదు నాన్నగారు! మనసులోపడి పడి" అని సమాధానమిచ్చింది.

"ఏ మమ్మా! పెండ్లికొడుకు నచ్చలేదా?"

"నచ్చక పోయింది పెండ్లికొడుకు కాదు నాన్నగారు!. మీకు తెలియవలె! నుండి రెండు వేడి కన్నీటి బిందువులు క్రిందకు దొర్లాయి.

"అంతమాట అనకమ్మా! నీ కిష్టము లేకపోతే మానేద్దాము" అంటూ సముదాయించారు, శారద పట్టుదల ఆయనకు తెలుసు.

"మీరు నాకీ విషయం ముందు ఎందుకు చెప్పలేదు నాన్నగారూ అసలీ ప్రయాణ క్రమ అంతా తప్పేదికదా! నానుంచి ఏ విషయాన్ని మీరు దాలాలను కున్నారో అది మీరు అనుకోని నిరఁగా నాకు తెలియవచ్చింది. మీకు జ్ఞాపకముండ వుంటుంది. నేనప్పుడు ఇంటరు పరీక్షలు వ్రాసాను. ఆ వేదిలో నా స్నేహితురాలు మీనాక్షి వివాహం అయింది. నేను కోరితే మీరు నన్ను రాజమండ్రికూడా పంపించారు. వివాహాన్ని చూసేందుకు. ఆ పెళ్ళిలో పెండ్లికొడుకు కతడే మీనాక్షి భర్త! నాకు బాగా గుర్తుంది. పెళ్ళి కాగానే చదువు మానేసి మీనాక్షి హైద్రాబాదు వెళ్ళిపోయింది ఒక నెల రోజుల క్రతమే నాకు తెలిసింది మీనాక్షి కాన్సరు వ్యాధి వలన హాస్పిటలులో మరణించిందనిమిత్రురాలి మరణం నన్నచాలా కలత పెట్టింది ఇప్పుడు పెండ్లి చూపులకు వచ్చిన యితన్ని చూసి మీనాక్షి భర్తేనని గుర్తుపట్టాను నాతల తిరిగిపోయింది. ఏ మైనా గొడవచేస్తే అభాసుపాలవుతామని వూరుకున్నాను. పెళ్ళి చూపులే కనుక మన యింటిలో జరిగవుంటే అతనికిగట్టిగా బుద్ధిచెప్పేదాన్ని"

"అవునమ్మా! ఇప్పుడనిపిస్తోంది. నేను చేసినపని పొరపాటేనని! నీకు స్వయంగా ఆలోచించుకోగల వెలివి తేటలువచ్చినా నిన్ను ఒకచిన్నపిల్లలాగే చూడడం. దీని కంతటికీ కారణం నాయొక్క పేరాశే"

"పేరాశకాదు నాన్నగారు! ప్రేమ"

"ఇది నీఅమ్మకు చాలా ఆశాభంగం దల్లిస్తుందనుకుంటాను"అన్నారు చిన్నగా కగ్గుతూ.

".....రైలు వేగాన్ని పుంజుకొని పరుగెడుతోంది".

తాష్కెంట్ ఒప్పందం: నూతనాధ్యాయానికి నాంది

(శేష పేజీ తరువాయి)

సోవియెట్ యూనియన్ ఎంత తాపత్రయపడుతున్నా ఆ లక్ష్యం అందుకు సుముఖత్వం కనపరచడంలేదు తాష్కెంట్‌లో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇండియా, పాకిస్తాన్, సోవియట్ యూనియన్‌లను ప్రభావితం చేసిన అశక్తి యిదేనాచచ్చు.

ఈ విధంగా, ఆ మూడో దేశపు ప్రమాదకర ప్రభావం నుంచి పాకిస్తాన్‌కు విముక్తి కలిగించేందుకు తాష్కెంట్ ఒప్పందం దోహదం చేస్తుంది. భారత ఉపఖండంలో స్థిర శాంతికి శ్రీరామరక్షగా, ఇండియా, పాకిస్తాన్, సోవియెట్ యూనియన్ మధ్య సహకారం పెంపొందుతుంది. భారత, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పెరిగి, సంఘర్షణకు దారితీయడం పాశ్చాత్య దేశాలకు కూడా ప్రయోజనకరంకాదు. అందుకే అవి కూడా తాష్కెంట్ ఒప్పందాన్ని హర్షించాయి. పాశ్చాత్య దేశాలలో అనేక భాగాలనికి పాకిస్తాన్‌తో సైనిక పొత్తులున్నాయి. కాని సోవియెట్ యూనియన్‌కు భారత, పాకిస్తానులలో ఏదేశంతోనూ సైనిక పొత్తులులేవు. అందుకే అది ఉభయదేశాలనూ సన్నిహిత పరచగలిగింది. తాష్కెంట్‌లో యీ ఒప్పందం కుదుర్చుకోవడంతో సోవియెట్ యూనియన్ ప్రతిష్ఠ ప్రాముఖ్యము హెచ్చాయి. సోవియెట్ మధ్యఆసియాలో తాష్కెంట్ వద్ద యీ ఒప్పందం జరగడం కూడా గణనీయమైన అంశమే

తాష్కెంట్ సమావేశాన్ని జయప్రదం చేయడంలో స్వర్గీయ ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి వహించినపాత్రను ఆయన దేశీయులే బహుశా సరిగా అర్థం చేసుకున్నట్లులేదు. శాంతి అంటే తన కంత మక్కువో ఆయన ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు నచ్చచెప్పారు. అయితే ప్రాతిపదిక సమస్యలపై తాను రాజీకి దిగినన్న అంశాన్ని గురించి కూడా ఆయన శ్రీ అయూబ్ ఖాన్‌కు స్పష్టం చేశారు. తోలిబాటి సమావేశంలోనే సోవియట్ ప్రధాని కోసిగిన్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యీ అంశాన్ని గుర్తించారు. అందుకే కాశ్మీర్ విషయమై విదేశాలు అలాగే ఉన్నా, ఉభయదేశాలనూ పీడిస్తున్న యితర సమస్యలను గురించి, చర్చజరిపి వాటిపై ఒక అంగీకారం కుదుర్చుకోవేందుకు శ్రీ అయూబ్ ఖాన్ ఒప్పుకున్నారు కాశ్మీర్ సమస్యను చర్చించి దానిపై ఒక అంగీకారానికి వస్తే తప్ప, యితర అంశాలపై చర్చకు సిద్ధపడనని పాకిస్తాన్ మొదట్లో ప్రకటించినా, మొత్తాన కనీ పించే ఉక్కుమనిషి భారతప్రధాని అందుకు సమ్మతించారని పాకిస్తాన్ గ్రహించింది. పాకిస్తాన్ ఈ అంశాన్ని గుర్తించడంతో తాష్కెంట్ సమావేశం జయప్రదం కాగలదన్న నమ్మకంఏర్పడింది.

"బలప్రయోగానికి దిగము" అన్నమాటని ఈ ప్రకటనలో చేర్చాలని స్వర్గీయ ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి పట్టి పట్టబట్టారు. అతి ముఖ్యమైన ఈ పరతుకు పాకిస్తాన్ అంగీకరిస్తేనే ఒప్పు కాశ్మీర్ లో అతీలక్షమైన మూడు కరుపులనుండి భారతదళాల ఉపసంహరణకు జానంగీకరించేది లేదని ఆయన వృష్టంచేశారు. పాకిస్తాన్ అధ్యక్షులు కూడా భారత వాదంలోని వాస్తవ్యగ్రహించి, కొన్ని అంశాలపై భారత దేశంతోప్రాథమికశేధాలిప్రాయాలున్నా ఆ పరతుకు అంగీకరించి రాజనీతిజ్ఞతను ప్రదర్శించారు. కిజానికి కలకాలం అమలులో వుండే ఏ అంతర్జాతీయ ఒప్పందాన్నీ ఒక పక్షానికి విజయంగా గానీ, మరో పక్షానికి అపజయంగా గానీ అభివర్ణించలేము. భావి యుద్ధాలకు బీజాలు నాటే ఒప్పందాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. కాని తాష్కెంట్ ఒప్పందం ఉభయదేశాలమధ్యా ఉద్రిక్తతను తొలగించి, శాంతిస్థాపనను సుసాధ్యంచేస్తుంది భారత-పాకిస్తాన్ దేశాల ఉమ్మడిలక్ష్యం యిదే. తుది ప్రకటనలోనే పేర్కొన్నట్లు భారత ఉపఖండంలోని 60కోట్ల ప్రజల సంక్షేమానికి ఈ ఒప్పందం శ్రీరామరక్షవంటిది.

(ఆకాశవాణి సౌజన్యంతో)

మనసు లేని మనువు

(శేష పేజీ తరువాయి)

పడి లేచింది. ముడుచుకొని పుస్తకంపలె పడుకున్నాడు చలిగాలి రివ్వున వీస్తోంది మనస్సు చివుక్కుమంది దువ్వటికప్పింది భర్తకు

నేనంత మూర్ఖంగా ప్రవర్తించాను. మధురంగా గడవవలసిన రేయిని చేదు విషంగా చేశాను. తనకు యిష్టం లేని పెళ్ళి జరిగింది. శాశ్వతమైన తర్వాత అతని ఆలిగా మారింది మంచైనా చెడ్డైనా, యిష్టముస్సా. లేకున్నా, అతని పాదాలనే నమ్మి బ్రతుకు సమ్మాలమైనా వ్రతశాలి అలా నమ్ముకుంటిభారతదేశ స్త్రీ.

వెలుగు పోతున్నది చీకటివస్తున్నది ఆలోచనా తరంగాలకు స్వస్తి పాక్యం పలికిన కృష్ణ నెమ్మదిగా ఇంటిదారి పట్టాడు.

ప్రక్కింటి సరంధామయ్యగారు ఇంట్లోంచి గబగబవచ్చి కృష్ణను తీసుకుని రిజాలో బయలుదేరాడు. కృష్ణ ఏదో అడుగలోయాడు. మాట్లాడవద్దని సైగ్జ చేసాడు సరంధామయ్య.

రజా గవర్నమెంటు హాస్పటల్ చేరింది. సరంధామయ్య వెనుక మంత్రముద్దునిలా వెళ్ళుతున్నాడు. కృష్ణ బెడ్ మీద చలనం లేకుండా. ఎలకు తెంచి తితోఉన్న రాధనుచూసి 'ఆ' అంటూ బెడ్ చేరి ఆమెనుదుటిపై చేయినేశాడు.

"కంగారుపడకు కృష్ణా! రజామోటరు సైకిలు గుద్దుకొనడం వలన రజాలో పడుతున్న మీ భార్యకు దుస్థితిపట్టింది కంగారు పడవలసిన పనిలేదని డాక్టరు చెప్పాడు.మనలోకంలో పడటానికిమరో వారం పడుతుందన్నారు. ఆ ప్రమాదం జరిగినపుడు నేను అక్కటనే వున్నాను మోటారు సైకిలు మీదపోయే వ్యక్తిని అరెస్టు చేశారు"గుక్క త్రిప్పుకొనకుండా చెప్పుకుపోతున్నాడు. సరంధామయ్య.

వారంరోజులుకూడా రాత్రింబగళ్ళు ఆమె తెంతకే కూర్చుంటి సేవలేయసాగాడు, తనను అంటిపెట్టుకుని సేవచేసే భర్తను తాను నిర్లక్ష్యంచేసి మహాపాపం వొడిగట్టుకున్నాను. అందుకే విధినాశిత విధించింది. మనిషికి కావలసింది. ప్రేమా అభిమానం, మాంగల్యంలేని మగువకు సంఘంలో స్థానంలేదు పుణ్యమూర్తి అయిన భర్తను అవమానించినందుకు కుంచించుకుపోయింది. రాధ భర్తను క్షమాభిక్ష అడుగాలని తలచి నిశ్చయించుకుంది.

రాధ గాయాలు పూర్తిగా మానిపోయాయి. బాహ్య గాయాలతోబాటు హృదయంలోని గాయం కూడా మానిపోయింది. ఇంకా నీరసంగా వుండటం వలన లేచి తిరుగుటలేదు. కృష్ణ సారింజరసం తెచ్చి ఆమెకు యిచ్చాడు. రాధ ఆలోచనలతో కళ్ళ నుండి అశ్రుధారలను కాలుస్తున్నది. అదృశ్యంగా చూసినా కృష్ణ ఆమె కన్నీరు తుడిచాడు.ధైర్యం చెప్పాడు. ఆ మె ను దగ్గరకు తీసుకున్నాడు. అతన్ని అనుకుని కూర్చుంటి పడుస్తూ.

"ఛ అదేంటి అలా అయిపోయావ్ రేపట్నించి నువ్వు మామూలుగా తిరుగుతానని డాక్టరీ చెప్పాడుగా ఆ బట్టలు చూడు ఎలాగుందో శుభ్రంగా అడవేసుకోరాదూ బట్టలు కూడా మార్చుకో" కృష్ణ అడిగాడామెను,

"ఏమండీ! యీ అభాగినిని క్షమించండి. యీతప్పాలం మిమ్ములను అర్థం చేసుకోలేకపోయాను దేవుడిలాటి మిమ్ములను అవమానించి, అనుమానించినందుకు దైవం నాకిక్క విధించింది. పశ్చాత్తాపంతో నా మనస్సు కృంగిపోతోంది. మీ ఇష్టమొచ్చిన శిక్షవిధించండి. ప్రసన్నంగా స్వీకరిస్తాను" దీనకంఠంతో అందిరాధ కృష్ణకళ్లు మసలసుల మెరిపాయి. ఆలస్యమైనా నా రాధ నిజం గ్రహించిందని ఉప్పొంగిపోయాడు.ఆమె ముఖాన్ని దగ్గరకు తీసుకుని ముద్దాడాడు.

"వెదుక బోయిన తీగ"

— పులిపాక రాజేశ్వరి

"హీ పాత్రి!"

"హోటల్ పత్రి."

వణకుతున్న కాళ్ళతో గబగబా మెట్లు దిగేసింది మారుతి. గుప్పుమని వెలిగాయి లైట్లన్ని వెనక్కి తిరిగి చూసింది అతను అట్లాగే మెట్లమీద నిలబడి చూస్తున్నాడు. అతని ముఖంలోని భయోద్వేగాలని క్షణకాలం పరికించి గదిలోకి పరిగెత్తింది. అతను తన గదికి వెళ్ళి తాళం తీస్తున్న చప్పుడు తీలగా వినిపిస్తోంది. చల్లనిగాలి వేస్తున్నా చిరుచెమట పట్టేసింది గుండె టకటక కొట్టుకుంటోంది బుగ్గల్లోంచి వెచ్చని ఆవిరి వస్తోంది.

ఛీ మర్యాద తెలియని మనిషి. మరీ అంత కళ్ళు కనబడక పోవడమేమిటి? విసుక్కొంది. మరుక్షణంలోనే లైట్లు ఆరిపోవడము తను మేడ మీదనుంచి దిగివస్తూ అతనికి డాప్ ఇవ్వడమూ గుర్తుకు వచ్చి చిన్నగా నవ్వుకొంది. విత్తరగా చూస్తున్న అతని ముఖము తల్చుకొగానే మరింత నవ్వు వచ్చింది. పాపం! తను నాన్నగారితో చెబుతానను కొన్నాడు కాబోలు మెల్లిగా లేచి తలుపు తీసుకుని బయటకు వచ్చింది. అస్పష్టంగా ఉన్న వెన్నెలలో వచ్చని గడ్డిమీద పడి మెరుస్తున్న నీటి బిందువులు తళుక్కుమంటున్నాయి. నన్న జాజుల సుగంధము మైమరిపించింది. తెలియని ఊపాలతో సతమయిపోయింది మారుతి.

"ఏమండీ."

ఉలిక్కిపడి వెనుదిరిగింది. అతను తనవేపే గ్రుచ్చి చూస్తున్నాడు ఆశ్చర్యపడ్డ కళ్లు రెప్పలు వాలాయి.

"క్షమించండి పొరపాటయిపోయింది. ఏమనుకోకండి" అతను అడుగుతున్నాడు.

అతని కనుపాపతో బాటు గిరజాల జుట్టు కూడా విపరీతంగా చలిస్తోంది. వచ్చని అతని గుండెలపై యజ్ఞోపవీతం మెరుస్తోంది. స్నానానికి వెళ్తున్నాడు కాబోలు తెల్లని తువ్వాలు జాలిగా చూసింది. మారుతి మాట్లాడుదామని వోరు తెరిచే లోగానే అతను గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు.

"మారుతీ" అమ్మ పిలుస్తోంది.

వంటింట్లోకి నడిచింది. మారుతి పల్లునుంచి పెరుగు గిన్నె తీస్తున్న మారుతి వంటింటి కిటికీ నుంచి బయటకు చూసింది కిటికీలోంచి వన్నెని వెల్తురు వంపు దగ్గర పడుతోంది. అతను తన వేపే చూస్తు ఉండటము గమనించిన మారుతి కళ్ళల్లో ఎర్ర జీర ప్రాకిపోయింది. అక్కడినుంచి చివ్వున వచ్చేసింది.

"మొదట కనిపిక కొడ్డారు పిడవ చల్లబడకూడదు." రిచార్డు ఎక్కడినుంచో సన్నగా వినిపించింది మారుతికి.

ఛీఛీ వెధవలు "నిజంగానే కసుర కుంది" మారుతి.

"పాపం! ఆ నిరంజన్ చాల మంచి వాడే. బుద్ధిమంతుడిలాఉన్నాడు ముందు ఏ పోకిరి వాడో అనుకుని గది ఇవ్వనన్నాను" "అంటున్న నాన్నగారి మాటలను చెవులొగ్గి వింటూ కూర్చుంది. అతని పేరు నిరంజన్" అన్నమాట మనసు మూగగా పలకరించింది

"నిజమే నండి! అతని భోరణేమిటో, అతనేమిటో ఇంకొకరికోలో అక్కర్లేదు పంపుదగ్గరకి వచ్చినా తలవంచుకుని తనపని చేసుకు పోతాడు" అమ్మ వత్తాసు ఇచ్చింది.

అంతే అంతటిలో ఆ సంభాషణ ఆగిపోయింది.

"మారుతి మన స్తిమ్కంలో పంపు దగ్గర పనిచేస్తూ తమ ఇంటివేపు చూస్తున్న అతని మూర్తి క్షణకాలం గుర్తొచ్చింది. ఆనాటి సంఘటన చెబుదామనుకొని కూడా ఊరుకొంది పడుకో లోయేముందు.

మంచినీళ్లు తీసుకుని మేడమీదకి తండ్రి గదిలోకి నడిచింది. అతని గది ముందు నుంచి వెళ్తూ ఒకసారి తొంగిచూసింది. అతను కుర్చీలో కూర్చుని ఏదో ఆలో చిస్తున్నట్లేఉంది. కళ్ళమీద చేతులు వేసుకుని పడుకున్నాడు. మారుతి కిళ్లు ఒకసారి గదినంతా పరికించాయి. అతని గదంతా సామానుతో నిండిపోయింది. అతని మంచ మే గదిలో ముప్పావు భాగము ఆక్రమించుకుంది. అసలే అది ఉన్నవాటిల్లోకి చిన్నది. చిన్నట్రంకు ఒక బీరువా, బట్టల స్టాండ్, ఫాను, టేబుల్, కుర్చీ ఇంకా ఇంకా ఏవో ఉన్నాయి.

ఎవరక్కడ? కళ్ళ మీదనుంచి చేతులు తీసి తల ప్రక్కకు త్రిప్పి కేకేసాడు అతను.

గ్రుళ్ళపడి గబ గబా తండ్రి గది లోకి నడిచింది మారుతి. గాజులు ఘల్లుమన్నాయి. వచ్చే టప్పుడు అతను కిటికీ దగ్గర కూర్చుని ఆకాశంలోకి చూస్తున్నాడు.

* * *

చల్లని గాలి వీస్తోంది. మేఘాలు పరుగులు తీస్తున్నాయి. వాటిని తరుముతూ వాయుదేవుడు విలాసంగా వెంట పడుతున్నాడు. ఉండుండి మెరుపులు చీకటి నలుమూలలా అల్లుకుపోతోంది. బస్సుమిస్ అవగానే కాళ్ళు. వెళ్ళాడేసుకుంటూ చెట్టు దగ్గరకు చేరింది మారుతి. చిన్న చిన్న చినుకులు ప్రారంభమయాయి. సమిట పుస్తకాల మీదుగా నిండుగా కప్పుకుంది. చుట్టూ రా చూసింది. మార్వాడీ కొట్టుదగ్గర అరుగు మీద ఎవరూలేరు. గబ గబా నడిచింది అటుకేసి వర్షం పెద్దదయింది. మూలగా ఒదిగి నుంచుంది. చూడులలోంచి కారే నీరు చెంపల మీదుగా జారిపోతోంది. నలుగు రైదుగురు వరసగా షెడ్‌లోకి వచ్చి చేరారు. మారుతి ముడుచుకుపోతూ ప్రక్కనున్న వ్యక్తిని వరకాయించి చూసింది.

అతను- అతను నిరంజనే సందేహం లేదు. అతను తన వేపు చూడటం లేదు. బహుశ నిండా కప్పుకోవడంతో గుర్తుపట్టలేదేమో దగ్గుతెర వచ్చింది మారుతికి నిరంజన్ ప్రక్కకు తిరిగాడు. మారుతి చేతిలోకి పుస్తకం దగ్గు తెరకి ఆగలేక గభిక్కున క్రిందకి జారలోయి నిరంజనే చేతిలోకి వచ్చి కొంటిగా చూసింది మారుతిని.

"ఓ! మీరా!!" అతను పలకరించాడు

అవునన్నట్లుగా తల ఊపింది మారుతి కాసేపు అతను మాట్లాడలేదు.దూరంగా మాత్రం వెళ్ళి నుంచున్నాడు.

"వర్షం తగ్గేటట్టులేదు" ఎవరో అంటున్నారు.

ఎక్కడినుంచి వస్తున్నారు? నిరంజన్ ప్రశ్న కర్ణపుటాల్లోకి దూసుకు వెళ్ళింది

"కాలేజినుంచి, బస్ మిస్ అయింది" తన చేతిలోని పుస్తకాన్ని అందిచ్చాడు.

"థాంక్స్"

"నోమెన్షన్"

క్షణకాలం ఇద్దరి కళ్ళల్లో వెలుగులు విరిశాయి. నిన్న సాయంత్రం సమాగమం గుర్తుకు వచ్చింది మారుతికి. మొఖం త్రిప్పుకుని రోడ్ చివరగా చూసింది. వర్షపు జల్లు కొద్దిగాతగ్గింది. దూరంగా వస్తున్న టాక్సీని చప్పట్లు చరిచి పిలిచాడు నిరంజన్.

"అర్థంతరం లేకపోతే ఎక్కండి" నిరంజన్ అక్కడినుంచికదుల్తూఅన్నాడు

మిమాంసలో పడిపోయింది మారుతి చేతిట పడుతోంది. అది లేకపోతే ఇంకా ఎతపేపో నూట్లాడకుండా నడిచివచ్చింది

"మీరు ఏం చదువుతున్నారు? అతను ప్రశ్నించాడు."

బి. యస్. సి ఫైనలియర్.

మీరేమైనా చదువుతున్నారా?

"లేదు బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాను. మీ ఇంట్లో గది దొరకకపోతే ఎలా ఉండేదో నేను క్రిందటి నెల జాయిన్ అయ్యాను. కాని మీరు "రూమ్" ఇచ్చేవరకూ చాల అవస్థ పడ్డాను. మీ యిలే దొరకకపోతే నేను ఉద్యోగంకూడా మానివెయవలసి వచ్చేదేమో" నిరంజన్ కృతజ్ఞతగా అన్నాడు

మారుతి చిరునవ్వు నవ్వింది. "నిజంగానే" "అదృష్టం అనుకోవాలి. ఆ గది అద్దెకి స్తారని మేము అనుకోలేదు. అయితే మీలాంటి వారికి అనిలు ఇవ్వకూడదని మా నాన్న పట్టుదల. మరి ఎలా ఇచ్చారో!"

నిరంజన్ మొఖం క్వళ్ళన్ మార్కులా అయిపోయింది. "మీ లాంటి వారంటే అత

ఈవారం గ్రహబలం

23-1-1966 నుండి 29-1-1966 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్‌రోడ్, హైదరాబాద్-20

మేషం

(అశ్వని భరణి కృత్తిక)- ఈవారం లోని ఎక్కువభాగం మీరు తలపెట్టిన కార్యక్రమాలపాలలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతుంది. మీరివారమంతా ఉన్నతస్థాయిగల వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూ వారివల్ల అనేకవిధాల సహాయాన్ని పొందగల్గుతారు. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా, ఉటూ మీకు అన్నివిధాలైన సుఖభోగాలను అందజేయగల్గుతుంది. ఈ వారంలో మీరు మీ ఆర్థికపరిస్థితిని గూర్చి ఏమాత్రమూ చింతించవలసిన అవసరం లేదు. ఎక్కువ మొత్తాలలో ఎప్పటికప్పుడు మీచేతి డబ్బు అందుతూండటం చేత మీరు కొంత నిలువచేసుకొనగల అవకాశం కూడా ఏర్పడగలదు. మీ వృత్తివ్యాపారఉద్యోగాలు త్వరితగతిని పురోగమిస్తాయని చెప్పుటతో సందేహంలేదు. కోర్టుకు సంబంధించిన విషయాలలోను స్పెక్యులేషన్‌లోనూ కూడా మీకు విజయమే లభించగలదు. మీకుటుంబ వాతావరణం ఈవారంచాలా ప్రశాంతంగానూ ఆనందదాయకంగానూ ఉంటుందని చెప్పగలవీలున్నది. మీ బంధుమిత్రులూ మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు సేకవిధాల సహాయపడగల్గుతారు. వారి మధ్యభాగం మీకేవైనా శుభవార్తల నందజేయగల వీలున్నది.

వృషభం

(కృత్తిక 2,3,4. రోహిణి, మృగశిర 1,2)

ఈ వారంలోని మొదటి రెండు రోజులూ మీరు తలపెట్టిన కార్యక్రమాలపాలలో మీకు విజయాన్ని సాధించిపెట్టలేక పోవచ్చును. అయినప్పటికి మీరు బాధపడవలసిన అవసరం లేదు. మీ మిత్రులు కొందరు మీకు తప్పక సహాయపడటమూ, మీకు ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించటమూ జరుగగలవు. మీ ఆరోగ్యం ఈ వారంలో అంతగా సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. అందువల్ల ఈ విషయంలో మీరు తగు ముందు జాగ్రత్తలు తీసుకొనటం అవసరమే కాగలదు. ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి మీ కంత సంతృప్తి నీయగలదిగా ఉండక పోవచ్చును. అయినప్పటికి మీరు ధీరోదాత్తభావంవల్ల యిబ్బందుల పాలుకావలసిన అవసరం కలుగదనే చెప్పాల్సిఉంది. ఏరీతిగా ప్రయత్నించి మీరు మీ కార్యక్రమాలలో విఘ్నం ఏర్పడకుండా చూచుకొనగల్గుతారు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు సామాన్యమైన అభివృద్ధిని మాత్రమే సాధించగలవిగా ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీరీ వారంలో చాలా జాగ్రత్త వహించవలసిన అవసరమే ఉంది. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలోని ఎక్కువ భాగంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్ని అందీయగలదిగానే చెప్పగలవీలున్నది. కాని మీరు మీ పిల్లల ఆరోగ్యాన్ని గుఱించీ మీరు నిర్వర్తించవలసిన యితర బాధ్యతలను గుఱించీ కొంత యిహ ఆందోళన చెందినా తప్పదనే అని విస్తున్నది.

మిథునం

(మృగశిర 3 4. ఆర్ద్ర, పునర్వసు 1 2 3)

మీకుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపంవల్లగాని, లేక మీకుటుంబానికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలలో ఏర్పడిన లేదా బాధాప్రదాయాల వల్లగాని, ఈ వారంలో మీకు కొంత అందోళన చెందక తప్పకపోవచ్చును. కాని వారాంతంలో పరిస్థితులన్నీ చక్కబడి మీకు మనశ్శాంతిని ప్రసాదించగల్గుతాయి. ఆర్థికంగా మీరీవారంలో కొంత యిబ్బందికి గురికావటం తప్పని పరిస్థితి కాగలదు. కాని తలవని తలంపుగా ఏదోమూలనుండి మీకు ధనసహాయం అందటంవల్ల మీరు మీ కార్యక్రమాలపాలలో కల్గుతున్న యిబ్బందుల నుండి నిముక్తులుకాగల్గుతారు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలకు సంబంధించిన కొన్ని సమస్యలు తీవ్రమైనవై మీలో నిస్పృహను నిరాశనూ కల్గించేవిగా ఉండవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ యీవారంలో లాభదాయకం కాజాలవు. కాలం ప్రస్తుతంలో మీకంతగా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయలేక పోతుందనే చెప్పాల్సిఉంది. మీకు సంబంధించిన అనేక రంగాలలో అభివృద్ధిని గూర్చి మీరుచేసే ప్రయత్నాలు ప్రస్తుతంలో మీకు అనుకూలమైన ఫలితాలను అందజేయలేక పోతాయి. అంతేకాక కొన్ని కొన్ని కార్యాలకు శీఘ్రమైన అటంకాలు ఏర్పడటంవల్ల మీరు తాత్కాలికంగా వెనుకకు తగ్గవలసిన అవసరం గూడా ఏర్పడవచ్చు. ఏది ఎలా ఉన్నా ప్రతి ముఖ్యవిషయంలోనూ మీరు మీ మిత్రులను సంప్రదించి మాత్రమే నిర్ణయాలు చేయటం కూడ దాయకమౌతుంది.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి ఆశ్లేష)

సర్వసాధారణంగా మీ కుటుంబ వాతావరణం ప్రశాంతమైనదిగానే ఉంటుంది. కాని వారమధ్య భాగంలో ఏవో కారణాలవల్ల మీరు మీ బంధువులలో తగువులాడవలసివస్తుంది. మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా కనికరం ఉండకపోవచ్చు కాని వీటి వల్ల మీరు మానసికంగా బాధపడవలసిన అవసరం మాత్రం ఉండదని చెప్పవచ్చు. ఆర్థికంగా ఈ వారం సామాన్యమైన సంతృప్తిని మాత్రమే యివ్వగల్గుతుంది. ఎక్కువ మొత్తాలలో మీ చేతికి అందుతుందని చెప్పటంలో సందేహం లేదు. కాని ఆదాయానికి సరిపోయే ఖర్చు మీకు తప్పదు. ఆర్థికపరిస్థితి మీకంతగా అనుకూలమైన దశలో లేకపోయినా మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలోని పరిస్థితులు అంతగా సంతృప్తికరంగా లేకపోయినా ఈ వారం మీకు ఎక్కువ అనుకూలతను కలించలేకపోతుంది. ఏది ఎలా ఉన్నా మీకున్న బుద్ధిచాతుర్యాలవల్ల మీరు అపజయాన్ని మాత్రం పొందవలసిన అవసరం లేదని దృఢంగా నమ్మవచ్చును. మీ ఆరోగ్యం విషయంలో మీరు తగు ముందుజాగ్రత్తలు తీసుకొనవలసిన అవసరమే ఉంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీకు సంబంధించిన అనేక రంగాలలో మీరి వారంలో ముందుకు పోగల్గుతారు ఈ వారమంతా మీరు సమాజంలో ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూ ఉటూ వారివల్ల అనేక విధాల సహాయాన్ని కూడా పొందగల్గుతారు మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉటూ మీకు అన్ని విధాలైన సుఖభోగాలను అందజేయగల్గుతుంది. మీరివారంలో ఏదో రీతిగా ఎక్కువ మొత్తాలలో డబ్బును సంపాదించగల్గుతారనటంలో సందేహం లేదు. కాని మీ వృత్తి వ్యాపారాలకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయాల కోసం మీరు తప్పనిసరిగా డబ్బు ఖర్చు చేయవలసి ఉండటంచేత మీరేమాత్రమూ మిగుల్చుకొనలేకపోతారు. ఉద్యోగాలలో నున్నవారు తమ ఉన్నతాధికారుల ఆదరాభిమానాలను పొందగల్గుతారు. కోర్టుకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగానే పరిష్కరించబడగలవు. మీ కుటుంబ వాతావరణ. ఈ వారంలో చాలా ఆనందదాయకంగానూ ప్రశాంతంగానూ ఉంటుందని చెప్పటంలో సందేహం లేదు. కాని వారాంతంలో మీ పిల్లల ఆరోగ్యంలో కొంతలోపం కలుగవచ్చు మీ బంధుమిత్రులు మాత్రం మీ యొక్క అన్ని అవసరాలలోనూ మీకు చేదోడు వాదోడుగా ఉండగల్గుతారు.

కన్య

(ఉత్తర 2,3,4. హస్త చిత్త 1,2)

ఈ వారంలోని మొదటి రెండు రోజులలోనూ మీరు తలపెట్టిన కార్యక్రమాలపాలు విజయవంతం కాకపోయినప్పటికి మీరు నిరాశ పడవలసిన అవసరంలేదు. మిగిలిన దినాలలో మీరు తప్పక విజయాన్ని సాధించగల్గుతారు. సహజంగా ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులు కొందరు మీకు అనేక విధాల సహాయ పడగలరు. మీ ఆర్థిక పరిస్థితి చాలా సంతృప్తి కరంగా ఉందని చెప్పుకొనే సావకాశం మాత్రం ఈ వారంలో ఉండదు. కాని డబ్బు లేక యిబ్బంది పడవలసిన అవసరం మాత్రం ఏవిషయంలోనూ కలుగదు. మీముఖ్యావసరాలకు కావలసినంతటి డబ్బు ఎప్పటికప్పుడు మీ చేతికి అందుతూనే ఉంటుందని దృఢంగా విశ్వసించవచ్చును. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో కొన్ని జాతకాలకి అవరోధాలు ఏర్పడుతున్నప్పటికీ మీరు వాటిలో ఏ కొంతయినా అభివృద్ధిని సాధించగల్గలేదు. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ చాలా జాగ్రత్తఅవసరమే అవుతుంది. మీకుటుంబానికి సంబంధించిన కొన్ని విషయాలు ఈ వారపు ప్రథమార్థ భాగంలోనూ మీ మనస్సును చికాకు పరచేవిగా ఉండగలవు. కాని ద్వితీయార్థ భాగంలో పరిస్థితులు చాలా అనుకూలమై మీకు అనేక విధాల ఉత్సాహాన్ని ఆనందాన్ని అందజేయగల్గుతాయి. వారాంతంలో శుభవార్త లేవైనా అందవచ్చు.

తుల

(చిత్త 3 4 స్వాతి విశాఖ 1,2 3)

పరోక్షరీతిగా ఎప్పటికప్పుడు అధికమైన మొత్తాలలో మీచేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. కాని మీ ఆదాయానికి సరిపడేంతటి ఖర్చు ఎదురుచూస్తుండటంచేత మీ చేమాత్రము మిగుల్చుకొన లేక పోతారు. ఒక్కొక్కప్పుడు సరిగా సమయానికి డబ్బు చేతికందకపోవటంచేత మీరు తల పెట్టిన కార్యక్రమాలపాలలో విఘ్నంకలుగుతుందేమోనని మీరు భయపడటం కూడా జరుగవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకు సంబంధించిన అనేక సమస్యలను మీరు పరిష్కారం చేయవలసిన అవసరం కలుగవచ్చు. స్పెక్యులేషన్ వారాంతంలో విజయవంతంగా అగుపడుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలోమాత్రం చాలా జాగ్రత్త అవసరమే అవుతుంది. సర్వసాధారణంగా మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీ మనస్సుకు ప్రశాంతిని అనందాన్ని అందీయగలదిగానే ఉంటుంది. వారాంతంలో మీకు కొందరు బంధుమిత్రులతోనూ మీ కుటుంబమందలి వ్యక్తులతోనూ కలసి పర్యటనకైనా లేదా విహారయాత్రకైనా వెళ్ళటం జరుగవచ్చు. ఈ వారపుప్రథమార్థభాగంలో మీ దగ్గరబంధువుల ఆరోగ్యంలో లోపంకలుగటంవల్ల, మీరు పూర్తిగా సంతృప్తిని కలించేదిగా లేకపోయినా వారియొక్క పూర్తి సహకారంమాత్రం మీకు లభిస్తూంటుంది.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ)

మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని పురోగమించగల్గుతాయి. మీ ఆరోగ్య పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది ఈ వారంలోని మొదటి రెండు రోజులలో అధికమైన మొత్తాలలో మీ చేతికి డబ్బు అందగల్గుతుంది కాని మిగిలిన దినాలలో ఆదాయానికన్నా వ్యయమే ఎక్కువగా ఉండగలదు. కోర్టుకు సంబంధించిన విషయములకనూ, స్పెక్యులేషన్‌లోనూ మీరు చాలా జాగ్రత్త వహించవలసిన అవసరం కలుగుతుంది. మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం అంతగా సంతృప్తికరంగా లేకపోయినప్పటికి మిగిలిన అనేక విషయాలు మీ కుటుంబ వాతావరణాన్ని ప్రశాంతమైనదిగానూ, ఆనందదాయకమైనదిగానూ మార్చగల్గుతాయి. మీమిత్రులు మీ అవసరాలన్నిటిలోనూ మీకు తప్పక సహాయపడతారని నమ్మవచ్చు. కాలం ప్రస్తుతంలో చాలా అనుకూలమైనదిగానే ఉంటుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. కాని మీ ఆశయాలకు కొన్ని ఆటంకాలు ఏర్పడటం చేత ఈ వారం మాత్రం మీకు ఎక్కువ అనుకూలతను కలించలేకపోతుంది. ఏది ఎలా ఉన్నా మీకున్న బుద్ధిచాతుర్యాలలోనూ మీరు అపజయాన్ని మాత్రం పొందవలసిన అవసరం లేదని దృఢంగా నమ్మవచ్చును. మీ ఆరోగ్య విషయంలో మీరు తగు ముందుజాగ్రత్తలు తీసుకొనవలసిన అవసరమే ఉంది

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీ కుటుంబ వాతావరణం మీరి వారం తగినంతటి విశ్రాంతినీ మనశ్శాంతినీ యివ్వగల్గుతుందని చెప్పటంలో ఏమాత్రమూ సందేహంలేదు. మీ బంధుమిత్రులూ మీకుటుంబమందలివ్యక్తులూ మీరు తలపెట్టిన కార్యక్రమాలపాలలో తమ పూర్తి సహకారాన్ని అందజేస్తూ మీకు విజయాన్ని సాధించిపెట్టగల్గుతారు. మీకు సంబంధించిన అన్నివిషయాలలోనూ ఈవారం తగినంతటి సంతృప్తిని ప్రసాదించగల్గుతుంది. సరిగా సమయంలో మీ మిత్రులయొక్క సహకారము లభించుటంచేత మీరు అన్నిరంగాలలోనూ పురోగమించగల్గుతారు. మీ ఆరోగ్యం ఈవారంలో చాలా సంతృప్తికరంగానే ఉంటుంది. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని పురోభివృద్ధిని సాధించగల్గుతాయి. స్పెక్యులేషన్ కూడా లాభదాయకంగానే ఉండగలదు కోర్టుకు సంబంధించిన విషయాలలో మాత్రం తగుజాగ్రత్త అవసరం. మీ ఆర్థికపరిస్థితి మీరీవారంలో తప్పక సంతృప్తినీయగలదిగానే ఉంటుంది మీ వ్యాపారంలో అభివృద్ధి నిమిత్తంగాని మీరీవారంలో కొన్ని విలువైన వస్తువులను కొనుగోలుచేయటం జరుగవచ్చు. వారాంతంలోని పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోయినా బాధపడవలసిన అవసరంలేదు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4. శ్రవణ, ధనిష్ట 1, 2.)

మీరీ వారంలో మీకు సంబంధించిన పరంగంలోనూ ఘనవిజయాన్ని సాధించాలని ప్రయత్నించి లాభంలేదు. కాని మీ కార్యక్రమాలపాలలో అపజయాన్ని పొందవలసి వస్తుందేమోనని మీరు భయపడవలసిన అవసరంకూడా లేదు. ఏవిషయాలూ మీరు ఎదురు చూస్తున్నంతటి తొందరగా ఒక సక్రమ మార్గానికి రాకపోవటంచేత మీరు కొంతనిరాశాత్మాంశం చెందవచ్చు. మీ ఆరోగ్యంకూడా ఈ వారంలో అంతగా సంతృప్తినీయలేక పోతుంది మీ ఆర్థిక పరిస్థితిమీకివారంలో సామాన్యమైన సంతృప్తి మాత్రమే మీకందగల్గుతుంది రహస్యాభావంవల్ల మీరు మీ కార్యక్రమాలపాలను మానుకొనవలసినఅవసరంమాత్రం ఏర్పడదు. కాని మీ ముఖ్యావసరాలకు సరిపడేటంతటి డబ్బు మాత్రమేమీ చేతికిఅందుతూండటం చేత, మీరెంత ప్రయత్నించినా సంతోషేమూ కూడా డబ్బు మిగుల్చుకొనలేకపోతారు చేతకాలత నిరాశ చెందటం జరుగకతప్పదు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధించబడుతుంది. కోర్టుకు సంబంధించిన విషయములు మీకు అనుకూలంగానే పరిష్కరించబడగలవు మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీ మనస్సుకు ప్రశాంతతనూ ఉత్సాహాన్ని అందీయగలదిగానే ఉంటుందని నమ్మవచ్చు. మీకుటుంబమందలివ్యక్తులఆరోగ్యం

(4వ పేజీ తరువాయి)

చూసి నవ్వుకొంది సంధ్య.

"భారతనారి"లా నిండుగా అలంకరించుకుని అద్భుతంగా నటించిన మారుతిని అభినందించలేకుండా ఉండలేక పోయాడు నిరంజన్.

"ఎమిటి నీకంటికి మారుతి ఒక్కతే కనుపిస్తూ దలిగి ఉండే నేను మాత్రం బాగా యాక్ట్ చెయ్యలేదా! సంధ్య ప్లోటాటకు వచ్చింది

అదికాదే. మెచ్చుకుంటే అసలు దానికి మెరుగురు దిద్దితేనే ప్రశాంతంగా ఉన్న నటన నీది రాగిణి మెరుగులు కాని బంగారానికి ఎందుకే మారుతి సమర్థంచింది

ఎట్లా గైనా ఎప్పటికైనా మీ యిద్దరూ ఒకటే లేవే మాటలతోనే కడప. దడపా వసంతం చిలికింది సంధ్య వారిద్దరి హృదయాలలో.

* * *

కాలేజీ సెలవులు ఇచ్చారు పరీక్షలు అయిపోవడంతోసంధ్యఅమ్మమ్మగారిఊరికి వెళ్లిపోయింది రోజుట్లాలమీద రైలుబండిలా ఉరుకు జాడపోతున్నాయి రోజులు.

అస్తమిస్తున్న దినకరుడు రేరాజుకు సలకరిస్తున్నాడు. కర్మసాక్షి నిష్కర్షతో ఇంటికి మరలాయి పశువులు సంధ్య పాడాబిడిగా వచ్చేసింది లోపలికి. మారుతి బావిగట్టుమీద చెట్లకిందట కుయ్ వేసి దీర్ఘాలోచనలో మునిగిపోయి ఉంది.

"మారుతీ" కకేసిందిసంధ్యం మారుతి లేడిపిల్లలా పరుగెత్తుకు వచ్చింది.

"సంధ్యా నా ఉత్తరం అందిందా?" ఆత్రుతగా అడిగింది మారుతి

"ఆ" పట్టగానే బయలు దేరలోపే సమయానికి అందింది లోపలికి రా? మాట్లాడుకుందాము" మారుతి గదిలోకి నడిచింది సంధ్య.

"ఏమిటి నువ్వు వ్రాసింది" సంధ్య నూటిగా అడిగింది.

నువ్వు చదివావుగా అర్థం కాలేదా? తలొంచుకుని చెప్పింది మారుతి.

"అర్థంగాకేం అయింది సమస్యా పరిష్కారమే కావాలిగా ఎట్లా."

"అదే అందుకనేగా నీకు వ్రాసింది. ఎంతో ఆలోచించిన మీదట వ్రాసాను, నా మనసు తెలిపాను. తర్వాత నీయిష్టం గట్టిదిక్కుగా అంది మారుతి.

"సంధ్య పాలోచనగా ఊరుకుంది" నిరంజనతో మాట్లాడావా? ప్రశ్నించింది.

"నేనా! ఛీ, ఏమని మాట్లాడాలి"

"ఛీ ఏమని మాట్లాడాలో తెలియని దాని వి. ఎట్లా చేసుకొందామనుకున్నావు? విసుగ్గా అంది సంధ్య.

మారుతి మౌనంగా ఊరుకుంది.

వాళ్ళెప్పుడు వస్తారు? మారుతిని చూస్తూ అడిగింది సంధ్య.

మారుతి మొఖంలో నిరాశం గూడు కట్టుకుపోయింది. కళ్ళు భారంగా ఉన్నాయి

ఎవరూ? మెల్లిగా అడిగింది మారుతి.

అదే ఆ జనార్దనరావుగారూ! వాళ్ళు.

"రేపు సాయంత్రం వస్తారట, నాన్న గారితో ఎలా చెప్పడం"

"నువ్వేమీ మాట్లాడకుండా ఊరుకో. అసలే ఇవి మీనాన్నగారికి గిట్టవు. వాళ్ళు వచ్చి చూసుకున్నంతలో చేసుకోరుగా"

"లేదు సంధ్యా మా నాన్నగార్కి ఎప్పుడినుంచో వాళ్ళ సంబంధం స్థిరపర్చుకోవాలని ఉందిట. అన్నీ నిశ్చయం చేసుకున్నట్లేనట. నచ్చలేదంటే ఊరుకోరు గదా. ఆయన మాటలు పడేకన్నా ఆయన చెప్పింది చేసుకోవడమే మేలు"

అయితే చేసుకో నన్ను అడగట మెందుకు? సంధ్య చిరాకుగా అంది.

"అట్లా విసుక్కుంటావేమిటే. మాట వరసకి చెబితే దయచేసి ఇదెట్లాగైనా తప్పించవే" బ్రతిమలాడుకున్నట్లుగా ఉంది మారుతి కంఠస్వరం.

"సరే రేపు సాయంత్రం తరువాత గదా! ఇంట్లో పనుంది వచ్చి రావడంతో ఇక్కడికే వచ్చాను. రేపు మధ్యాహ్నం వస్తాసులే" సంధ్య లేచింది వెళ్ళిపోవడానికి.

"ఎవమ్మోయ్ సంధ్యా ఎప్పుడు రావడం. రేపు మా మారుతిని చూడటానికి వస్తున్నారు. నువ్వుకూడారా! స్నేహితురాలికి సలహో ఇద్దువుగాని. అది చెప్పే ఉంటుందిలే" మారుతి తల్లి సలకరించింది సంధ్యను.

"ఆ ఇప్పుడే తెల్సిందండి. ఈ వూరే వచ్చాను. వెళ్ళొస్తానండి రేపు మధ్యాహ్నం వస్తానులెండి"సంధ్య వెళ్ళిపోయింది

మర్నాడు మధ్యాహ్నం సంధ్య వస్తూనే గుమ్మంలో ఆగిపోయి కాసేపు ఆలోచించి మేడమెట్లు ఎక్కింది. నిరంజన్ గది తెరిచేఉంది: కాని గదిలో లేడు ప్రక్కన మారుతి తండ్రి గదిలో నిరంజన్ గొంతు వినిపించటంతో. గుమ్మం వెనకాల నుండుడి పోయింది సంధ్య.

"ఏమిటి ఇంకోక గది కా హా లా? రామారావుగారి గొంతు ప్రశ్నించింది."

"అవునండి ఇప్పటికేసామానులోని డిపోయి ఉంది ఇంకాఖాళీయ్యాల అవి వెయ్యాలంటే సరిపోదండి" నిరంజన్ తలవంచుకుని అన్నాడు.

రామారావుగారి మొఖంలో ఆనందం వెల్లివిరిసింది

"ఏమిటి అడపిల్లా మొగపిల్లాడా? చెప్పలేదేమోయి?

సంధ్య ఆశ్చర్యపోయింది. నిరంజన్‌కి పెళ్ళయిందా? తనతో చెప్పలేదే. సంధ్య ఆలోచనా స్రవంతి నిరంజన్ సమాధానంతో తెగిపోయింది.

"మొగపిల్లాడండి ఇవాళే ఉత్తరం వచ్చిందే"

"అలాగటోయ్ చాలా సంతోషం. మళ్ళీ ఇన్నాళ్లికి మీ యింట్లో పసిపిల్లాడి ఏడుపు వినిపిస్తుందంటే నాకెంతో ఆనందంగా ఉంది ఇంతకీ ఒకసారి చూడటానికి వెళ్ళరావూ!"

నిరంజన్‌కి నవ్వు వచ్చేసింది. కాగుండదని ఆపుకున్నాడు

"అబ్బ ఇప్పుడేం సెలవులు లేవండి. అయినా ప్రయత్నిస్తాను" సాధ్యమయినంత విపారంగా అన్నాడు.

"ఇవ్వకపోతేస్తారులే. ఎప్పుడు తీసుకొస్తావేమిటి? మూడొనెల రావాలా? ఉత్సాహంగా ప్రశ్నించారు రామారావుగారు.

ఈ క్రాస్ క్వశ్చన్స్‌తో నిజంగానే ఏడుపువచ్చినంత పనయింది నిరంజన్.

"ఎమోనండి పెద్దవాళ్ళ ఇష్టం ఇంతకీ గదివిషయం" నడుగుతూ అన్నాడు.

చానికేముంది లేవోయి నేను పోనీ నా గది క్రిందకి మార్చుకుంటాను. రేపు ఖాళీయిస్తాన్ లేవోయి.

అద్దె ఎంత అవుతుందండి? నమ్రతగా అన్నాడు నిరంజన్.

"ఆ ఎంతో లేవోయి తరువాత చూడొచ్చు. ఆ బెజవాడ నుంచి రైలు ఎన్ని గంటలకి వస్తుందోయ్"

"ఇంకో పావుగంటలో వచ్చేస్తుందండి ఇవాళ మా ట్రెండు వస్తాడు రిసీవ్ చేసుకోవాలి వస్తాడండి. కృతజ్ఞుడ్ని" కుర్చీలోంచి లేచాడు నిరంజన్.

సంధ్య గొంతు పూడుకుపోయింది. క్రిందకి ఒక్క పరుగులో వచ్చేసింది. మారుతి పడుకుని ఉంది.

"మారుతి" ఆత్రుతగా పిల్చింది సంధ్య.

"మారుతి నిరంజన్ వెళ్ళయిపోయిందిట. చూశావా మనలో చెప్పనే లేదు" రొప్పుతూ అంది సంధ్య.

ఆ! నోరుతెరిచేసింది మారుతి.

అవును కనిసం మాటమాత్రమైనా చెప్పలేదు. సారీ' మారుతి నిన్ని అనవసరంగా మాటలతో నొప్పించాను" ఇక మారుతి మొఖం చూడలేక వచ్చేసింది. సంధ్య బయటికి.

నిరంజన్ సైకిలెక్కి బయలుదేరాడు సంధ్య పిలుపును కూడా లేదు

"ఏమేమ్ చేను స్టేషన్‌కి వెడుతున్నాను. ఆ పరేగాని ఆ నిరంజనం లేదూ అతనికి కొడుకు పుట్టాడుట ఆ కొంపదికూడా కావాలన్నాడు. పైగా ఖాళీచెయ్యాలి రేపు చేను వెళ్తున్నాను అ తారెడిగా ఉచు" గొణుగుతుకుని బయటికి వచ్చారు రామారావుగారు.

అనుకున్న "పై" కంటే కాస్త ముందుగానే వచ్చింది రైలు. తన తండ్రి కూడా దిగడంతో ఆశ్చర్యపోయాడు నిరంజన్. ఆ సలు తను పరికోసము వచ్చాడో వాళ్ళు రాసేలేదు

"వచ్చావుట్రా" నిరంజన్ తండ్రి పలకరించాడు.

"ఇదేమిటి వాన్నా. ఉత్తరమన్నా వ్రాయకూడదూ! ఇవాళ నా ఫ్రెండ్ ఎవరో వస్తాడని వచ్చాను. మీరు వస్తారని తలీదు"

"అయితే నువ్వు వ్రాసిన ఉత్తరం అందలేదన్నమాట. పోన్లే వచ్చావు" రైలు దిగేస్తూ అన్నారు

ఆయన ఈ అకారణ ఆగమనానికి కారణమేమిటో అర్థంగాలేదు నిరంజన్‌కి ఇంటికి తీసుకెళ్ళాలంటే గుండె దడదడ పట్టుకుంది

"రేపా మాట్లాడదాం ఇక్కడెందుకు" పోచ్చరించారు ఆయన.

రేపా మాట్లాడి సైకిల్ మీద బయలు దేరాడు నిరంజన్.

"ఏ మోయ్ రైలు వచ్చేసిందా? రామారావుగారు స్టేషన్‌లోకి వస్తూ అన్నారు.

"ఆ వచ్చిందండి" సరిగ్గా వినిపించుకోకుండా వచ్చేశాడు నిరంజన్.

ఒంటరిగా తిరిగి వచ్చిన రామారావుగారికి పంపుదగ్గర మొఖం కడుక్కుంటున్నజ బార్ధనం కనపడటంతో ఆశ్చర్యపోయారు.

రామా! ఆశ్చర్యంగా చూశారు జనార్ధనం.

"ఆ వేళే! ఇప్పుడిక్కడికి వెళ్ళొచ్చాను. మా యిల్లెలా తెల్సింది" తృప్తిగా ఊపిరి పీల్చారు రామారావుగారు.

ఏమిటి ఇది మీ ఇల్లా?

ఈపారి ఆశ్చర్యపోవడం రామారావుగారు వంతయింది.

"ఇది మా యిల్లే. నీకు తెలీకుండా ఎలా వచ్చావు"

"ఓర్నీ అపాధ్యం కూలా! అయితే మాఅబ్బాయిఅద్దెకుంటున్నదిమీయిట్లో నన్నమాట"

నవ్వుతూ అన్నారు జనార్ధనరావుగారు.

"ఏమిటి మీ అబ్బాయా?"

"వాడే నిరంజన్! మా అబ్బాయ్ అయితే ఒక్కచోటికి వచ్చామన్నమాట"

ఏమిటీ నిరంజన్ మీ అబ్బాయా? పెళ్ళయిందా? ఆశ్చర్యంగా ప్రశ్నించారు. అప్పుడేబయటికి వచ్చిన మారుతి నిల్చుండిపోయింది. తండ్రికొసంతువ్వాలు తీసుకొచ్చిన నిరంజన్ తలవంచుకున్నాడు

"పెళ్ళవడ మేమిటిరా? అంతా మిస్టరీలాగా ఉందే?" జనార్ధనరావుగారు కొడుకు వేపు చూస్తూ అన్నారు.

అందరికళ్ళూ నిరంజన్ వేపు మరలాయి.

"అవునండి మీరు బ్రహ్మచారులకి గది ఇవ్వరని తెల్పి, పెళ్ళయిందని చెప్పాను. గదంతా సామానులోనిండిపోయిందని ఆలోచించి మా స్నేహితులతో సంప్రదించి ఉయ్యాల వేసుకోవడానికి ఇరుకోగది జీవనమన్నాను క్షమించండి" కనుకొలకుల గుండా మారుతిని చూస్తూ అన్నాడు నిరంజన్

పెద్దవాళ్ళ గద్దరిమొఖాలు ఆశ్చర్యంతో నిండిపోయాయి. మారుతి ఒక్క పరుగుతీసింది లోపలికి.

పెళ్ళి పందిట్లో నిరంజన్ అద్దెకోసం అగచాట్లుపడిన సంగతి "రామలీల"లా చెప్పుకున్నారు స్నేహితులు.

ఔరా! ముక్కుమీద వేలేసుకున్న పెద్దల్ని చూసి యువకులు ఆనందంతో నిగిపోయారు.

"వెదుకబోయిన తీగ"

మనోవైకల్యంతో నేరాలు చేశారనే వారిని పరిక్షించే సంస్థ

ఆస్ట్రేలియా వ్లాడిమిర్ నెర్పిస్కీ పేర మాస్కోలో వ్యాయామ సంబంధమైన మనోవికారవిజ్ఞాన పరిశోధక సంస్థ ఒకటి నెలకొల్పబడింది. మనోవికార కారణంగా నేరాలు చేశారని అనుమానింపబడే వారిని పరీక్షించి, అది నిజమా కాదా అని తేల్చడమే ఆ వైద్య సంస్థ యొక్క పని. నేరస్తుని మనస్సు సరిగా వుందా లేదా అని రెండు ముక్కలలో వారు నిర్ణయించి చెప్పాలి. సందిగ్ధమైన సమాధానాలు అంగీకరింపబడవు.

మానసికంగా సరిగానే వున్న వ్యక్తి నేరం చేశాడంటే, అతనికి ఒక అత్యుత్సాహం వుంటుంది. ఆ నేరం వల్ల వచ్చే సాంఘిక ప్రమాదాన్ని అతడు పూర్తిగా గ్రహించే వుంటాడు. నిర్లక్ష్య భావంతో నేరం చేసినా కూడ తన చర్యవల్ల కలిగే ఫలితాలను అతడుపూహించుకోగలడు. అందుచేత వ్యాయశాస్త్రరీత్యా అతడు దానికి బాధ్యుడవుతాడు. శిక్షార్హుడౌతాడు.

మంచి చెడ్డలకు అతీతమైన స్థితి

మానసికంగా అసాధారణమైనస్థితిలో సాంఘికంగా ప్రమాదకరమైనపనిని చేస్తే అది నేరంగాపరిగణింపబడజాలదు. ఎదుచేతనంటే మానసికంగా వ్యాధిగ్రస్తుడైన వ్యక్తికి తానేమి చేస్తున్నాడో తెలియదు.

(మిగతా రేవ పేజీలో)

సతాలియా గ్రిగారియేవా

మంచి పరిశుభ్రత



అమూల్ వెన్నతో ఇంటి వంటలు అతి రుచికరం.

Amul BUTTER

అమూల్ వెన్నతో పిండి వన్నో వంటివంటల రుచులద్భుతమని తెలియు కొన్నవుడు ఆనందపరవశులగుదురు. అమూల్ వెన్నతో వండు నపుడు కలిగే కమ్మని సువాసన ఆనందంగా ఆస్వాదించండి— అమూల్ వెన్నతో కేకులను, బిస్కట్లను తయారు చేయుటకు వినియోగించండి. అమూల్ వెన్నతో వండండి. ఆనందమందుకోండి. అమూల్ వెన్నతో వండిన వస్తువులు అధిక పుష్టికరం కూడా. శుద్ధమైన, అతి మిగతతో గూడిన అమూల్ వెన్న అయిదుగంటలలోనే పాలు ఉత్పత్తి మంచి వెన్న ప్యాకెట్లగా రైతు యిండ్లకి తయారు చేయబడినది. శక్తివంతమైనది— పె